క్లుప్తంగా

నేడు నిరసన దీక్ష

సిరిసిల్ల అర్బన్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మ్యాకల పర్శరాములు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం బీసీహక్కుల కోసం నిరసన దీక్ష చేపట్టనున్నారు. ఈ దీక్ష కార్యక్రమానికి బీసీలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు మ్యాకల పర్శరాములు కోరారు.
నేడు నిరసన దీక్ష

ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనం

ముస్తాబాద్: మండలంలో గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. మూడు రోజుల పాటు జరిగిన వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయడంతో భక్తులు ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని ముగించారని ఎస్సై గణేశ్ తెలిపారు. యువకులు, సామాజిక సంఘాల బాధ్యులకు, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా బందోబస్తు నిర్వహించామన్నారు.

లడ్డూ వేలం


లడ్డూతో రాజశేఖర్ కుటుంబ సభ్యులు

తంగళ్లపల్లి: వినాయకుడి మండపాల్లో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో తంగళ్లపల్లిలో పలువురు వేలంలో లడ్డూలను దక్కించుకున్నారు. చుక్క రాజశేఖర్ రూ.18 వేలు, ఎగుర్ల ప్రశాంత్ రూ.20 వేలకు వేలంలో లంబోదరుడి లడ్డూను దక్కించుకున్నారు.

సన్న వడ్లకు బోనస్ చెల్లించాలి

ముస్తాబాద్: సన్నధాన్యం సేకరించి మూడు నెలలు గడిచినా రైతులకు ఇప్పటివరకు ప్రభుత్వం బోనస్ ఇవ్వలేదని బీజేపీ మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతికుమార్ అన్నారు. ఆదివారం క్రాంతి మాట్లాడారు. గత రబీ సీజన్‌లో రైతులు సన్నాలు పండించారన్నారు. ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తారనే ఆశతో ఎంతో మంది రైతులు సన్నాలు పండించారన్నారు. మరోవైపు వానాకాలం పంటల సాగుకూడా పూర్తి కావచ్చిందన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులకు బోనస్ చెల్లించాలని కోరారు.

లక్కీడ్రాలో ఎలక్ట్రికల్ బైక్



తంగళ్లపల్లి: మండలంలోని ఇందిరమ్మకాలనీ యంగ్ స్టార్ యూత్ వినాయక మండపంలో బంపర్ లక్కీడ్రా ఏర్పాటుచేయగా శనివారం రాత్రి డ్రాతీయగా గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మీ ఎలక్ట్రిక్ బైక్ గెలుచుకుంది. డ్రాలో పలువురికి వస్తువులు రాగా విజేతలకు గడ్డం మధుకర్ (ఛోటు) అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎగుమామిడి విజేందర్ రెడ్డి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

గణనాథుల నిమజ్జనం



ఎల్లారెడ్డిపేట: మండలంలో తొమ్మిది రోజుల పాటు విశేష పూజలందుకున్న గణనాథులను ఆదివారం మూడవ రోజు మండపాల నిర్వాహకులు నిమజ్జనానికి తరలించారు. వినాయక సెలవిక అంటూ.. గ్రామ శివారు చెరువుల్లో వినాయకులను నిమజ్జనం చేశారు. గణేశ్ శోభాయాత్రలో మహిళలు, చిన్నారుల కొలాటం, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై రాహుల్‌రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

మొరాయించిన వాహనం
రాచర్లబొప్పాపూర్‌లో మూడవ రోజు ఆదివారం వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న వాహనం మొరాయించింది. ట్రాక్టర్ మొరాయించడంతో నిమజ్జనానికి తరలిస్తున్న వాహనాలన్నీ వెనుకే నిలిచిపోయాయి. ఎస్సై రాహుల్‌రెడ్డి, పోలీస్ సిబ్బందితో కలిసి కొంత దూరం వాహనాన్ని నెట్టారు. కాగా రాచర్ల బొప్పాపూర్‌లో గణేశ్ శోభయాత్రలో యూత్ సభ్యులతో కలిసి పోలీసులు నృత్యం చేశారు.

ప్రశంసాపత్రం అందజేత



వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లికి చెందిన పోషవేని శివసాహిత్ కరీంనగర్‌లో జరిగిన ఆలిండియా మార్షల్ ఆర్ట్స్, కుంగ్ ఫ చాంపియన్ 2025 కరాటే పోటీలో ప్రతిభ కనబర్చాడు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్, ప్రశంసాపత్రం అందించినట్లు కరాటే మాస్టర్ విజయనరసింహచారి, లోల రాజు తెలిపారు.


మెహర్‌నగర్‌లో గుంతలుపడ్డ సీసీ రోడ్డు


సిరిసిల్ల ఫైర్‌స్టేషన్ ఎదుట రోడ్డుపై గుంతలు

అడుగుకో గుంత.. తీరదు చింత!

సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంతర్గత కాలనీల్లోని రోడ్లపై అడుగుకో గుంత పడింది. ఏమాత్రం ఏమరుపాటుగా బైక్ నడిపినా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. వర్షాలకు గుంతల్లో నీరు చేరి అవి ఎంత లోతు ఉన్నాయో తెలియడం లేదు. అంతేకాకుండా రోడ్లు బురదమయంగా మారాయి. డ్రెయినేజీల్లో పూడిక పేరుకుపోయింది. శివారు కాలనీల్లో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి పందులు, దోమలకు నివాసాలుగా మారాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్, రాజన్నసిరిసిల్ల


శ్రీనగర్‌కాలనీలో రోడ్డుపై బురద


సంజీవయ్యనగర్‌లో గుంతలతో సీసీ రోడ్డు


శ్రీనగర్‌కాలనీ కచ్చా కాల్వలో పెరిగిన పిచ్చిమొక్కలు

వరదలతో పంటలకు నష్టం

- ఇటీవల కురిసిన వానలకు వచ్చిన వరద
- ఇసుక, రాళ్ల మేటలు
- కుంటలో మునిగిన పామాయిల్


ముస్కానిపేటలో పొలంలో మేటవేసిన ఇసుక రాళ్లు తీస్తున్న రైతు

ఇల్లంతకుంట: ఇటీవల కురిసిన వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లోని పొలంలో రాళ్లు, ఇసుక మేటవేశాయి. మండలంలోని ముస్కానిపేటకు చెందిన సామ లక్ష్మారెడ్డి వరి పొలంలో నుంచి వరద ప్రవహించడంతో ఇసుక మేటవేసింది. వరద తగ్గడంతో పొలం తేలింది. పంటను కాపాడుకునేందుకు రైతు లక్ష్మారెడ్డి శనివారం తన పొలంలో మేటవేసిన రాళ్లను ఏరివేశాడు. గ్రామంలోని కొండయ్యకుంట పట్టా భూమిలో రైతులు వేసుకున్న మొక్కజొన్న, వరి, ఆయిల్‌పామ్ తోటలు నీటిలోనే మునిగిపోయాయి. చేతికొచ్చిన మొక్కజొన్న నీట మునగడంతో రైతులు కన్నీటిపర్యంతమయ్యారు. పెట్టుబడి, చేసిన శ్రమ నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.


దెబ్బతిన్న మొక్కజొన్న పంట


కుంటలో మునిగిన ఆయిల్‌పామ్ తోట

మిడ్‌మానేరులో 26 టీఎంసీలు

బోయినపల్లి: మిడ్‌మానేరులో నీటిమట్టం 26.68 టీఎంసీలకు చేరింది. 13వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, 6,400 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉంది.



అన్నపూర్ణలో 3.28 టీఎంసీలు



ఇల్లంతకుంట: అన్నపూర్ణ నీటి సామర్థ్యం 3.5 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.28 టీఎంసీలకు చేరింది. ఇన్‌ఫ్లో 6400, ఔట్‌ఫ్లో 6,600 క్యూసెక్కులు ఉంది.

ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్


నూతన కార్యవర్గ సభ్యులకు సన్మానం

చందుర్తి: మండల ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడిగా ఎడ్ల శ్రీనివాస్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మట్కం నారాయణ, ప్రధాన కార్యదర్శిగా గామ ప్రభాకర్, కోశాధికారిగా మట్కం తిరుపతి, సభ్యులుగా పల్ల దేవయ్య, మోతె శివకుమార్, ఎడ్ల దేవరాజ్, గామ దేవరాజ్, పల్ల తిరుపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ గ్రామ కార్యవర్గాన్ని జిలాల ముదిరాజ్ సంఘం నాయకులు మోతే బాబు, పిట్టల బాబులు ఘనంగా సన్మానించారు.

విధుల్లో చేరిన జీపీవోలు


తహసీల్దార్‌ను కలిసిన జీపీవోలు

తంగళ్లపల్లి: రెవెన్యూ శాఖలో ప్రభుత్వం కొత్తగా గ్రామపాలన అధికారులు (జీపీవో) పోస్టులను ప్రవేశపెట్టగా పలువురు జీపీవోలు మండలంలో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆదివారం తహసీల్దార్ జయంత్‌కుమార్ మాట్లాడుతూ మండలానికి 12మంది జీపీవోలను కేటాయించారని వారు శనివారం విధుల్లో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో నూతనంగా విధుల్లో చేరిన గ్రామపాలన అధికారులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ

వేములవాడ: మిలాద్ ఉన్ నబీ ఉత్సవాల్లో భాగంగా పట్టణానికి చెందిన ముస్లింలు ఆదివారం తిప్పాపూర్ బస్టాండ్‌నుంచి పాపన్న చౌక్ వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహమ్మద్ ప్రవక్త సూచనలను మౌలానాలు వివరించారు. కార్యక్రమంలో డీకే నవాబ్, రజాక్, ఖాదర్, అంజద్, పీర్ మహమ్మద్, ఎండీ అన్వర్, నిజాంరజా, శమీమ్, రఫీక్, షాహిద్, పర్వేజ్, సాబీర్, సమీర్, అయాన్, అమన్, ఇబ్రాహీం, సైలానీబాబా, సాజీద్ తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న ముస్లింలు

ఎయిడ్స్ నిర్మూలనకు కృషిచేయాలి

ఎల్లారెడ్డిపేట: ఎయిడ్స్ వ్యాధిపై యువత అప్రమత్తంగా ఉండాలని, నిర్మూలనకు కృషిచేయాలని కళాకారులు అన్నారు. మండలకేంద్రంలోని పాత బస్టాండ్‌లో ఆదివారం కళాకారులు ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో తమ ఆట పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. మహమ్మారితో ఎంతోమంది తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారన్నారు. కార్యక్రమంలో కళాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీలకు పీఎం సురక్ష బీమా

- రూ.2లక్షల పరిహారం పొందే అవకాశం
- మండలంలో 7,939 జాబ్ కార్డులు
- జాబ్‌కార్డులు యాక్టివ్‌గా ఉన్న కూలీలకే వర్తింపు


ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

చందుర్తి: వలసలు అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధిహామీ పథకం కూలీలకు వరంగా మారింది. జాబ్‌కార్డులున్న కూలీలందరికీ ప్రధాని మంత్రి సురక్ష బీమా పథకం అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నాయి. ఇప్పటికే బీమా పథకం లేని కూలీల వివరాలను సేకరించేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. బీమా ప్రీమియంలో కేంద్ర ప్రభుత్వం మొత్తం రూపాయలు చెల్లించకుండా కొంతమొత్తాన్ని కూలీలు చెల్లించుకోవాలన్న నిబంధనలు జారీచేసింది. దీంతో ఉపాధిహామీ సిబ్బంది గ్రామాల్లో బీమాలేని కూలీలను గుర్తించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

బీమా అమలుకు నిబంధనలు
మండలంలో మొత్తం జాబ్‌కార్డులు 7,939 ఉండగా, వాటిలో 4,468 కార్డులే యాక్టివ్‌గా ఉన్నాయి. ఇందులో 6,984 మంది కూలీలు పనిచేస్తున్నారు. వారిలో 18 ఏళ్ల నుంచి 71 కూలీలే ఈ బీమా పథకానికి అర్హులుగా గుర్తించాలని నిబంధనలు ఉన్నాయి. ఈ నిబంధనల మేరకు కూలీలు జాతీయ బ్యాంకుల్లో పేర్లు నమోదు చేసుకోవాలి. బ్యాంకు ఖాతా ఉన్న బ్రాంచ్‌లో ఖాతానుంచి ఏటా రూ.20 బీమాకు జమచేసేందుకు అంగీకార పత్రం అందించాలి. పేరు నమోదు చేసుకున్న వారు ప్రమాదవశాత్తు మృతిచెందినా, అంగవైకల్యం కలిగినా రూ.2లక్షల పరిహారం అందుతోంది. పాక్షికంగా అంగవైకల్యం కలిగితే రూ.లక్ష పరిహారం అందుతోంది.

బీమాపై ఆసక్తి
వేసవిలో వ్యవసాయ పనులు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో కూలీలు ఉపాధి పనులకు వెళ్తున్నారు. ఉపాధి హామీలో ఇతర పనులే కాకుండా రైతులకు ప్రయోజనం చేకూరేలా చిన్న, సన్నకారు రైతుల కోసం పశువులు పాక, షెడ్లు, వ్యవసాయ బావులు తదితర పనులు చేపడుతున్నారు. కూలీలకు పనులే కాకుండా కేంద్ర ప్రభుత్వం సురక్ష బీమా పథకం అమలు చేయడంపై నిరుపేద కూలీలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

పేదలకు మేలు



ఉపాధి కూలీలకు ప్రభుత్వం బీమా పథకం అమలుచేయడం ఆనందంగా ఉంది. ఏటా కూలీలు తమఖాతా నుంచి రూ.20 చెల్లించుకుంటే కూలీ పొందే పరిహారంపై అవగాహన కల్పించారు. నిరుపేద కూలీలకు అండగా ఉంటుంది. బీమా సొమ్ము చెల్లిస్తా.

– నాగార్జున, ఉపాధిహామీ కూలీ, బండపల్లి

వివరాలు సేకరిస్తున్నాం



ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రధాన మంత్రి సురక్ష బీమా పథకంలో అర్హులైన కూలీల వివరాలు సేకరిస్తున్నాం. వారికి జాతీయ బ్యాంకుల్లో ఖాతా లేకుంటే తీసుకుని ఆధార్ కార్డు అనుసంధానం చేసేలా అవగాహన కల్పిస్తున్నాం.

–జోసఫ్, ఫీల్డ్ అసిస్టెంట్, ఎన్గల్

అమలుకు గడువు ప్రకటించలేదు



ఉపాధిహామీ పథకంలో జాబ్ కార్డులున్నప్పటికీ, యాక్టివ్‌లో ఉండి జాబ్ కార్డులున్న కూలీలే ఈ బీమా పథకానికి అర్హులు. వారి వివరాలు సేకరించాలని ఇప్పటికే ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశాలకు జారీచేశాం, ఈ బీమా అమలుకు గడువును ప్రకటించలేదు.

– రాజయ్య, ఉపాధి హామీ ఏపీవో, చందుర్తి



బోయినపల్లి: మండలకేంద్రంలోని బోయినపల్లి పీహెచ్‌సీ పరిసరాలు అధ్వానంగా మారాయి. ఆస్పత్రి చుట్టూ వర్షపునీరు చేరుతోంది. ఆస్పత్రి లోపల పిచ్చిమొక్కలు పెరిగి చిట్టడవిని తలపిస్తున్నాయి. వానాకాలంలో ఆస్పత్రి పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : డాక్టర్ కార్తిక్
బోయినపల్లి, పీహెచ్‌సీ వైద్యాధికారి, సెల్‌నెం : 770 273 2626

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

రెడ్డి సంఘం భవనానికి నిధులు మంజూరు చేయాలి


విప్‌కు వినతిపత్రం ఇస్తున్న సంఘం నాయకులు

వేములవాడ: పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘానికి చెందిన 162 గజాల స్థలంలో భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ఆ సంఘం నాయకులు ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు అధ్యక్షుడు నల్ల నాగిరెడ్డి తెలిపారు. విప్‌ను కలిసిన వారిలో నాయకులు ముస్కు ముకుందరెడ్డి, దొంతి నారాయణరెడ్డి, గోగురి కమలాకర్‌రెడ్డి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, ఎలుగుమెట్ల అమరేందర్‌రెడ్డి, ముస్కు అజయ్‌రెడ్డి, ఉమ్మారెడ్డి వెంకటరెడ్డి, ఏరెడ్డి మల్లారెడ్డి, గిరి రాంరెడ్డి, ముద్దం లక్ష్మారెడ్డి తదితరులున్నారు.

రెడ్డీలు ఐక్యతతో ముందుకుసాగాలి


వివిధ రంగాల్లో రాణిస్తున్న రెడ్డిలకు సన్మానం

- రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి
- వివిధ రంగాల్లో రాణిస్తున్న రెడ్డి కులస్తులకు సన్మానం

ఎల్లారెడ్డిపేట: తమ సామాజికవర్గంలోని సమస్యలు పరిష్కరించుకోవడానికి రెడ్డీలు ఐక్యంగా ముందుకెళ్లాలని రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, రెపా మండల అధ్యక్షుడు మోతె దేవిరెడ్డి కోరారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సాధు వెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం రెడ్డి ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(రెపా) ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న రెడ్డి కులస్తులను సన్మానించారు. వారు మాట్లాడుతూ సమాజంలో రెడ్డీలు తీవ్ర అణచివేతకు గురవుతున్నారన్నారు. అగ్రవర్ణాలుగా గుర్తిస్తూ, ఎలాంటి పథకాలు అందడం లేదన్నారు. రెడ్డి విద్యార్థుల కోసం ప్రత్యేక విద్యాలయాలు, హాస్టల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. రెపా ప్రతినిధులు ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, నాయిని భాస్కర్‌రెడ్డి, ముత్యాల వెంకట్‌రెడ్డి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మోతె మల్లారెడ్డి, యమగొండ బాల్‌రెడ్డి, సాధు మహేందర్‌రెడ్డి, వంగ గిరిధర్‌రెడ్డి, రాగుల ఎల్లారెడ్డి, నేవూరి వెంకట నర్సింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే సంత.. ప్రజల చింత


వీర్నపల్లిలో రోడ్డుపైనే నిర్వహిస్తున్న వారసంత

వీర్నపల్లి: మండలకేంద్రంలో ప్రతీ ఆదివారం నిర్వహించే సంత రహదారిపైనే నిర్వహిస్తుండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రోడ్డుకిరువైపులా వ్యాపారులు, తోపుడు బండ్లపై అమ్మకాలతో ట్రాఫిక్ సమస్య పెరిగింది. ప్రధాన రహదారిపై వారసంతతో ఇబ్బంది పడుతున్నామని అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రజలు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రతీవారం సంతకు వచ్చే వర్తకులు, వినియోగదారులకు మరుగుదొడ్లు, తాగు నీటి సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారు. వాహనాల పార్కింగ్‌కు కూడా స్థలం లేకపోవడంతో వినియోగదారులు అడ్డదిడ్డంగా వాహనాలు నిలుపుతున్నారు. సంబంధిత అధికారులు దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు అభినందన

తంగళ్లపల్లి: జిల్లెల్లకు చెందిన విజ్ఞాన్ విద్యానికేతన్ విద్యార్థులు కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన ఇంటర్నేషనల్ షావులిన్ కుంగ్‌ఫూ, కరాటే 2025 పోటీల్లో పాల్గొని పలు విభాగాల్లో మెడల్స్ సాధించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గోల్డ్ మెడల్ సాధించిన బర్ల సాయి ప్రభంజన్, ఇట్టిరెడ్డి సహస్ర, రేగుల సాయి, సిల్వర్ సాధించిన గంధం భార్గవ్, జయంత్, దీప్తి, బ్రౌంజ్ సాధించిన బర్ల లోహిత, రేకుల సాహితీ, మల్లమారి అనీష్ అను అభినందించారు.

విందులో యువకుల ఘర్షణ

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో యువకుల మధ్య ఘర్షణ జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. వినాయక నిమజ్జనం అనంతరం మండలకేంద్ర శివారులోని శ్రీ కేశవ పేరుమాండ్ల ఆలయం పరిసరాల్లో యువకులు విందు ఏర్పాటు చేసుకున్నారు. ఆ సమయంలో ఇరువర్గాలకు చెందిన యూత్ సభ్యుల మధ్య మాటామాటా పెరిగి దాడికి దిగారు. కొందరికి స్వల్ప గాయాలుకాగా సమాచారం అందుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

పరామర్శ
వీర్నపల్లి: మండలంలోని సీతారాం నాయక్ తండాకు చెందిన ఎఫ్ఎస్‌వో లింగం ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. ఆదివారం ఎస్పీ రామ్ రెడ్డి (సీఐడీ నార్కోటిక్స్ హైదరాబాద్) బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఇక్కడ వసంత్, సాయికిరణ్, మంజునాథ్, శ్రీధర్ తదితరులున్నారు.